బీఆర్ఎస్ ప్రచారానికి అనూహ్య స్పందన

ఆజంపురలో ఎన్నికల ప్రచారంలో మలక్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి

ఆజం అలీని కలిసిన పార్టీ అభ్యర్థులు సామ సుందర్‌రెడ్డి, అజిత్‌రెడ్డి, రాంరెడ్డి

చాదర్‌ఘాట్, నవంబర్ 17 : పాతనగరంలో బీఆర్ఎస్ ప్రచారానికి అనూహ్య స్పందన వస్తున్నది. మలక్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి శుక్రవారం ఆజంపుర డివిజన్‌లోని కట్టెలమండీ, ఉప్పర్‌బస్తీలో ప్రచారం నిర్వహించారు. స్థానికులకు సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలను వివరించారు. సంక్షేమం, అభివృద్ధి బీఆర్ఎస్ విజయంనకు తోడ్పడుతాయని, ప్రజలందకూ కేసీఆర్ జనరంజక పాలనను స్వాగతిస్తున్నారన్నారు. కుల, మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో దానకర్ణాచారి, డివిజన్ అధ్యక్షుడు కారింగల మారుతి, మారేపల్లి బాబురావు, అమర్‌నాథ్, డాక్టర్ సుమన్, పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో సమావేశం..

ఆజంపురలోని బీఆర్ఎస్ పాతనగరం కార్యాలయంలో యాకుత్‌పుర, చాంద్రాయణ గుట్ట, మలక్‌పేట నియోజకవర్గాల అభ్యర్థులు సామ సుందర్‌రెడ్డి, రాంరెడ్డి, తీగల అజిత్‌రెడ్డి మలక్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి ఆజం అలీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రోజువారీ ఎన్నికల ప్రచారంపై వారు చర్చించారు. ఈ సందర్భంగా ఆజం అలీ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అఖండ మెజార్టీతో గెలిపించాలని, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని వారికి సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లాయక్ అలీ పాల్గొన్నారు.

అధికారం మళ్లీ బీఆర్ఎస్ పార్టీదే

సైదాబాద్, నవంబర్ 17 : బీఆర్ఎస్ అత్యధిక మెజార్టీతో విజయం సాధించి అధికారంలోకి రావటం ఖాయమని ఐఎస్ సదన్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్ రెడ్డి అన్నారు. శుక్రవారం యాకుత్‌పుర నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డికి మద్దతుగా ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్, కృష్ణానగర్ కాలనీ, కృష్ణానగర్ కాలనీ ఫేస్-1, శ్రీనివాస కాలనీ, ఆదర్శనగర్ కాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌ని గెలిపిస్తాయని, సంక్షేమాన్ని చూసి ప్రతి ఒక్కరూ ఓటు వేసే ముందు ఆలోచనలు చేసి ఓటు వేయాలన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సామ సుందర్ రెడ్డికి ప్రజలంతా ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఓటు అభ్యర్థిస్తున్న
మలక్‌పేట బీఆర్ఎస్ అభ్యర్థి అజిత్‌రెడ్డి

ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఐఎస్ సదన్
డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి

మాయ మాటలు నమ్మొద్దు

అక్బర్‌బాగ్ డివిజన్‌లో ఓ వృద్ధురాలి ఆశీర్వాదం
తీసుకుంటున్న ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ

సైదాబాద్, నవంబర్ 17 : మాయమాటలు చెప్పి మోసాలు చేసే వ్యక్తులు మీ దగ్గరికి వస్తున్నారని వారి మాటలను నమ్మ వద్దని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. మలక్‌పేట ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి అహ్మద్ బలాలకు మద్దతుగా ఆయన పలు ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం అక్బర్‌బాగ్ పల్టన్ చౌరస్తాలో ఏర్పాటు జల్సాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రసంగించారు. ఎంఐఎం అభ్యర్థి బలాల మాట్లాడుతూ.. ప్రజలంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి పనులను చేపట్టి పూర్తిచేశామని తెలిపారు. శుక్రవారం సాయంత్రం నల్లగొండ చౌరస్తాలోని మీనా ఫంక్షన్ హాల్ ఎంఐఎం ఎన్నికల కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో వివిధ డివిజన్లకు చెందిన ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

ఆజంపురలో ప్రచారంలో
స్థానికులతో అహ్మద్ బలాల

ప్రజల సంక్షేమమే ధ్యేయం

చాదర్‌ఘాట్, నవంబర్ 17:ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా తమ పార్టీ పని చేస్తుందని మలక్‌పేట ఎంఐఎం అభ్యర్థి, ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు.

పాత మలక్‌పేట డివిజన్‌లోని నూర్ మసీదు
వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంఐఎం
మలక్‌పేట నియోజకవర్గ అభ్యర్థి బలాల

శుక్రవారం ఆజంపుర డివిజన్‌లోని డీసీ పటేల్ కాలనీ, రాజనర్సింహ నగర్, మజ్జిద్-ఏ-సూఫీఅలీ, బీధిఅలీషా ఖిడ్కీ, తిలక్ మాతా ఆలయం, మరియం స్కూల్, ముబీన్ కార్నాన రోడ్డులో ఉదయం ఇంటింటికి పాదయాత్ర నిర్వహించారు. సాయంత్రం ఛావునీ డివిజన్ పరిదిలోన బీబీ క్యాన్సర్ దవాఖాన, థ్రీ బంగ్లా, ఆఫీసర్ కాలనీ, పత్తర్ కి మస్జీద్, జైకా హోటల్, కమాన్ కి గల్లీ, సన్‌వీడియో పాయింట్, గ్రీన్ ల్యాండ్ హోటల్, మస్జిద్-ఏ-సలాహీన్, చంచల్‌గూడ ప్రాంతాల మీదుగా పాదయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఎం నేతలు షేక్ మొహియుద్దీన్ అబ్రార్, అలీం పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయం ప్రారంభం..

అక్బర్‌బాగ్ డివిజన్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఎమ్మెల్యే బలాల నియోజకవర్గం పార్టీ ప్రధాన ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సిన తీరు, తదితర అంశాలపై స్థానిక ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు.

అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి పరిచా

మలక్‌పేట, నవంబర్ 17 : మలక్‌పేట నియోజకవర్గానికి అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి పరిచానని మలక్‌పేట ఎంఐఎం అభ్యర్థి, ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. శుక్రవారం నూర్ మసీదు వీధిలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాత మలక్‌పేట డివిజన్‌లో రూ.వందల కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వసతులు కల్పించటం జరిగిందన్నారు. మలక్‌పేటలో యువతకు ఉపాధి కల్పించేందుకు ఐటీ టవర్‌కు ఇటీవలే నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, కాలనీవాసులు, ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాకుత్‌పుర ఎంఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి జాఫర్ హుసేన్ శుక్రవారం కుర్మగూడ డివిజన్, సంతోష్ నగర్, రైన్‌బజార్ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్నారు. ఎంఐఎం యాకుత్‌పుర ఇన్‌చార్జి యాసర్ ఆరాఫత్ , సంతోష్‌నగర్ కార్పొరేటర్ ముజఫర్ హుసేన్, కార్పొరేటర్లు సమీనాబేగం, నాయకులు షర్పత్, షేబాజ్ ఆయనతో ఉన్నారు. **- మాదన్నపేట, నవంబర్ 17**

అక్రమ మద్యం సరఫరాపై గట్టి నిఘా

సైదాబాద్, నవంబర్ 17 : ఎన్నికల నేపథ్యంలో మద్యం అక్రమ సరఫరాపై నిఘా పెట్టామని మలక్‌పేట ఎక్సైజ్ ప్రొహిబిషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె. గోపాల్ తెలిపారు. ఓటర్లకు దావత్ పేరిట అక్రమంగా మద్యాన్ని సరఫరా చేసే వారిపై నిఘా పెట్టామన్నారు. అదే విధంగా ఫంక్షన్ హాళ్లు, పురాతన ఇండ్లు, కోళ్ల ఫారాలు, ఫాం హౌస్‌లో అక్రమ మద్యం రవాణా చేసిన డంప్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, అలాగే అనుమానం వచ్చిన వాటిల్లో క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై కేసులను నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

డబ్బు డిమాండ్ చేసిన వ్యక్తి పై కేసు నమోదు

మాదన్నపేట, నవంబర్ 17 : గృహ నిర్మాణం చేపడుతున్న ఓ మహిళ ఇంటి వద్దకు వెళ్లి డబ్బులు డిమాండ్ చేసిన ఓ వ్యక్తిని అరెస్ట్ చేసిన ఘటన మాదన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదన్నపేటకు చెందిన వరలక్ష్మి ఇంటి నిర్మాణం చేపడుతున్నది. ఇంటి వెనుకాల ఉండే మన్‌సూర్ అహ్మద్ పనులు కాకుండా అడ్డుపడి తనకు డబ్బులు ఇవ్వాలని లేనిచో నిర్మాణం చేపట్ట వద్దని బెదిరించాడు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అహ్మద్‌ను అరెస్ట్ చేసినట్లు సీఐ సునిల్ తెలిపారు.

కాంచన్‌బాగ్ టౌన్ షిప్‌లో..

దుకాణాల కేటాయింపునకు దరఖాస్తుల ఆహ్వానం

సైదాబాద్, నవంబర్ 17: కాంచన్‌బాగ్ డిఫెన్స్ టౌన్ షిప్ షాపింగ్ కాంపెక్స్‌లోని దుకాణాల కేటాయింపు కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డీఆర్‌డీవో ఎస్టేట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఆర్‌అండ్‌డీ) చీఫ్ ఇంజినీర్, ఎస్టేట్ మేనేజర్ డాక్టర్ షేక్ గౌస్ మొహిద్దీన్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వ శాఖ జారీ చేసిన అదేశాలనుసారంగా నిబంధనల మేరకు షాపింగ్ కంప్లెక్స్ నిర్వహణ, పరిపాలన రూల్స్ ప్రకారం దుకాణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు. షాపింగ్ కాంపెక్స్‌లో మొత్తం 60 దుకాణాలు ఉన్నాయని, లైసెన్స్ ఒప్పందం ప్రకారం ఏడాది కాల పరిమితి ఉంటుందని, పరస్పర అంగీకారంతో గిరిష్ఠంగా మూడేళ్ల వరకు పొడిగించబడుతుందన్నారు. దరఖాస్తులు, అవసరమైన పత్రాలు ఎస్టేట్ మేనేజర్ కార్యాలయంలో అన్ని పనిదినాలు, పని వేళల్లో పొందివచ్చని, సమాచారం కోసం 040-24584923 లో సంప్రదించాలన్నారు. నేటి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, డిసెంబర్ 1వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు గడువు ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు.

మాదన్నపేట కూరగాయల మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో రూ.	కూరగాయలు	కిలో రూ.
ఆలుగడ్డ	20	సొరకాయ	10
టమాట	24	క్యాబేజ్	12
వంకాయలు	30	క్యారట్	35
బెండకాయ	20	క్యాలీఫ్లవర్	20
మిర్చి	50	దొండ	16
గోకరకాయ	30	కీర	20
చిక్కుడు	50	దోసకాయ	16
బిన్నీస్	60	క్యాప్సికమ్	35
బీరకాయ	20	బీట్‌రూట్	20
కాకరకాయ	20		

ఈ ధరలు నేటి ఉదయం 9.30గంటల వరకు కూరగాయల మార్కెట్‌లో అమలులో ఉంటాయని అధికారులు తెలిపారు